

# అర్థం కాని తరం

శ్రీశాంత

ఏదో అన్యమనస్కంగా ఆలోచిస్తున్న న
వెనక నుంచి ఎవరో మాట్లాడుకుంటు:
మాటలు ఆకర్షించాయి. ఇంతకీ అవి ఎవరి:
కావు. బాగా పరిచయం వున్నదే అందులో
ఒక గొంతు.

"నువ్వు ఏమయినా చెప్పు వెంకట్రా
నేను మాత్రం ఒప్పుకోను. కులాలు మతా:
పోయాయని అరుపుల్లో వినడమే తప్ప, ఆచ
ణలో ఎక్కడ చూస్తున్నాం? కుల నిర్మూల:
అని అరిచే ఏ గాడిదకొడుకూ అందుకు ది
లేదు. పేరున్న రాజకీయ నాయకుల్ని తీసుకో
సినిమా వాళ్ళని తీసుకో. ఇంకా కావాలంటే
డబ్బున్న వాళ్ళని తీసుకో. ఏ పేరున్నవాడన్నా
తన కూతుర్నో కొడుకునో ఓ అనామకుడికి
యిచ్చి సంబంధం కలుపుకొన్నాడా? ఈ
మాటలు తలకు మాసినవాడికి చెప్పవయ్యా."

"అందరూ నీలా భీష్మించుకు కూర్చుంటే
దేశంలో ఈపాటి మార్పు అయినా వచ్చేది
కాదు. పరాయికులం పిల్లని పెళ్ళాడిన వాళ్ళం
దర్నీ నీ మాటలప్రకారం కొరత వెయ్యా
ల్సిందే."

"మనం వెయ్యక్కర్లేదయ్యా. వాళ్ళ
అనుభవాలే వేస్తున్నాయ్. నాకు తెలిసి ఓ
ఫ్రెండు వున్నాడు. వయస్సులో వున్నప్పుడు
ఒళ్ళూ పైనా తెలీకుండా ఎగిరాడు. కులం
ఏమిటి ఈ సంఘం ఏమిటి అని నాన్సె
న్సుగా తెగ మాట్లాడేవాడులే. దిక్కూ మొక్కూ
లేని ఎవర్తెనో పెళ్ళాడబోతూ ఆ రోజుల్లో,
అంటే పాతికేళ్ళ క్రితం నా దగ్గరికి వచ్చాడు.
నేనేం సలహా యివ్వడం? ఆ పెళ్ళాడబోయేది
అప్పటికే అంతో యింతో చెడిపోయిందని
నాకు బాగా తెలుసు. దాన్ని ఉద్ధరించడానికి
ఈ వెధవ మరో వీరేశలింగంగా తయార
య్యాడు. ఆ పిల్ల ఇంక బుద్ధిగా వుంటానన్నది.
గతంలో జరిగినదానితో నాకేం సంబంధం లేదు
అని పెద్ద సినీ హీరోలా అరగంట వాగేశాడు."

"సరేలే, అసలు విషయానికి రా."

నేను మరో కాఫీకి ఆర్డరు యిచ్చి సిగరెట్
అంటించా.

మోహన్‌రావు గొంతు మళ్ళీ వినబడింది.
"ఆరోజు నేను చెప్పిన మాట వినని ఫలితం
పాతికేళ్ళు అనుభవించాడు. ఇంకా అనుభ
విస్తున్నాడు."

"ఎలా?"

"ఎలా ఏం వుంది. ఇటు అయినవాళ్ళం
దరూ దూరం అయారు. ఇంటినుంచి పైసా
ఆస్తి దక్కలేదు. మంచి వుద్యోగంలేదు. పైగా
ఆరుగురు పిల్లలు. ఈ రోజు ఆ పిల్లల కులం
ఏమిటి? వాళ్ళు ఏ కులస్థులని చెప్పి వాళ్ళకి
పెళ్ళి చేస్తాడు? అదీ ఇప్పుడు అతని అసలు
సమస్య."

"నీకు మంచి ఫ్రెండ్ అంటున్నావుగదా,
నీ కొడుకునే అతని కూతురుకు ఇచ్చి పెళ్ళి
చెయ్యొచ్చునుగదా?"

"నేనా? ఛస్తే అలాంటి పని చెయ్యను.
ఇంకా కావాలంటే అతని ఇల్లు మన గోడౌన్‌గా
వాడుకుంటున్నందుకు ఇంకో వంద పారేస్తా.
అంతేగానీ వంశం పాడుచేసుకోను. మన కులం
అంటే ఏమనుకున్నావ్? ఏడు జిల్లాల్లో ఎదురు
లేని కులం. తెలిసిందా?"

"ఎనిమిదో జిల్లా సంగతేమిటి?" అని
అతను నవ్వాడు. "మోహన్, నేను ఒక్క
మాట చెప్పనా?"

"అడుగుతూ పైగా చెప్తానంటా వేమిటి?"

"మన కులం ఎప్పుడు పుట్టింది?"

"మూడొందల సంవత్సరాలు అయి
వుంటుంది గదా?"

"ఔనా? అంతకు ముందు సంగతి మనకు
తెలుసా? ఎన్ని కులాల సంగమంలో నుంచి
మనం పుట్టామో మనకే తెలీదు. అలాంటప్పుడు
ఈ నీలుగుడు ఎందుకు? ఇవన్నీ మనం
సృష్టించుకొన్నవి."

"ఈ నీతులు నాకు చెప్పకు. పోనీ నువ్వు
అన్నట్లే మనం సృష్టించుకొన్నామయ్యా!
వాటినలాగే వుండనీ. నష్టం ఏమిటి?"

"పోనీలే నీతో నాకు వాదన ఎందుకుగానీ.
అతను ఎవరో చెప్పు."

"ఏం, నీ కొడుకుని యిచ్చి సంబంధం
కలుపుకుందామనేనా? ఛస్తే జరగదు. అంత అవ
సరమయితే మీ ఆవిడతో చెప్పయినా నీ ఆట
కట్టిస్తా. పోయిన నెలలో ఇలాగే ఓ బంగారం
లాంటి కుటుంబం వీళ్ళ మాయలో పడబోతే
సమయానికి నేను వెళ్ళి వాళ్ళను రక్షించా."

"కొంపదీసి సంబంధం చెడగొట్టేవా?"

"సంబంధం చెడగొట్టడం కాదయ్యా! ఓ
కులాన్ని నిలబెట్టా....

"ఛీ ఛీ! నువ్వింత వెధవ పని చేస్తావనుకో
లేదు. ఒక అమాయకుడి కుటుంబానికి అన్యా
యంగా ద్రోహం చెయ్యడం గొప్పకాదు
తెలుసా? పైగా నీ స్నేహితుడు అంటున్నావ్."

"స్నేహం హోటల్‌లో తాగే కాఫీలాంటిది.
కాఫీరుచి కావాలిగానీ చేసేవాడు మనకెందుకు?"

ఇద్దరూ బయలుదేరారు. నా టేబుల్
దాటుతూ వుండగా మోహన్‌రావుని నేనే
కావాలని పలకరించా. అతను హఠాత్తుగా
నన్ను చూసి స్థంభించిపోయాడు.

నేను రెప్పవేసి తీసేలోపల బయట కారు
స్టార్టు అవడం వినబడింది.

* * *

గదిలో చాలా ఉక్కగా ఉంది. మూ గంటలదాకా ఎండలో తిరిగివచ్చిన నాకు నిమిషాలు హాయిగా పడుకొనే ప్రాప్తంతే ఇది ఇవాళ్టి సమస్యకాదు. చాలా కాలం యెన్నో యేళ్లుగా అనుభవిస్తున్నదే. అయి యెప్పటికప్పుడు కొత్తగా ఫీల్ అవు ఉంటా. అదే మానవనైజం గాబోలు.

ఏలూరునుంచి శుభవార్త వస్తుందని ఆశ నన్నాళ్లు వట్టలేదు, అక్కడ్నించి క బు రావటం. నేను అనుకొన్నట్లు కట్నంద బంగారంలాంటి కు ర్రాడు చెయ్యి పోయాడు.

జానకి గదిలోకి ప్రశ్నార్థకంలా వచ్చి నా ముఖం చూడగానే ఆమెకి విషయం అ అయివట్లుంది. వెంటనే వెళ్లిపోయింది.

నా ఆలోచనలు యెటో పోతున్నాయి. ఇప్పు వెంటనే యేదో చెయ్యాలి. ఎలా?

నా గది పక్కనే సన్నటి దారి ఉ అక్కడ్నించి జయ యెవర్తోనో మాట్లాడ వినవడుతున్నది. గొంతునుబట్టి సరోజ తెలిసింది. ఆ దారే మా యింట్లో డ్రాయి రూం. చీకటిపడితే పిల్లల పడకగది. పాతి నాడు హైదరాబాదు వచ్చిన కొత్తలో ష్టవశాత్తు ఓ పిల్లవాణుగారి పాడుబడ్డ కొ దొరికింది. అదీ కారుచౌకగా.

ఉన్న ఇల్లంతా వాడుకుంటే హాం ఉంటుంది. కాపీ ఇల్లు గడపక ఐదు గది గొడౌన్ చేసి ఇచ్చేశా. అందులో ఏవో బి స్టాక్ చేస్తారు. ఐదుగురు పిల్లల్తో నేనూ, మూడు గదుల్లో ముడుచుకోడంతో జీవిత వగం సౌందర్యం సుఖం నాశనం అయ


"సుశీల ఇంత పని చేస్తుందనుకో తల్చుకొంటేనే ఆశ్చర్యం వేస్తుంది. అమాయకంగా నెమ్మదిగా పైకి కనిపించే పోట పోట యీ మాట మూడుసార్లు పలికింది. కానీ విషయం యేమిటో గావటంలేదు.

"మధ్య నీకేమిటి బాధ? దాని బాధలు దానివా తీర్చేదానివా?"

"వాళ్ళ నాన్న యెంత బాధపడుతు తెలుసా? వాళ్లమ్మ గుండె పగిలి ఏ వ్వది! అయినా సుశీల లేచిపోవడం యే జయా! నేనింకా నమ్మలేకపో నమకో."

"అంటే సుశీల ఉప్పు కారం తిన దా? ఇరవై నాలుగేళ్ళు దానికి. వాళ్ళ నాన్న పెద్ద వాజమ్మ. పూటకి గతి లేకపోయినా పి ల్ని కనే ఫ్యాక్టరీ పెట్టేశాడు. పిల్లల్ని స గా

దీపావళి స్పెషల్ ట్యూబ్‌లైట్




పెంచి పెద్దచెయ్యలేనివాడు వాళ్ళకి సక్రమంగా పెళ్ళి చెయ్యలేనివాడూ అసలు పెళ్ళి ఎందుకు చేసుకోవాలి? యిందర్ని యెందుకు కనాలి?—"

"నువ్వు యింత బరితెగించావు యేమిటి?"

"తెగించడం కాదు. వాస్తవం ఆలోచించ మంటాను. నీవరకు నువ్వు దానికి యెంతో స్నేహితురాల్ని అంటావ్. మరి యిలా ప్రతి చోటకీ వెళ్ళి సుశీల లేచిపోయిందని టాంటాం వెయ్యడం యెందుకో? ఎందుకంటే నీకు అదో ఫాన్సీ. సుశీల చెడిపోయిందని నువ్వు చాలా మంచిదానివనీ అందరూ అనుకోవాలనీ నీ బాధ...."

"ఛీఛీ! అదేం లేదు."

"దాచేయకు. అది నిజంగా నిన్నటిరోజున నీకు తన సమస్య చెప్పివుంటే సెక్స్‌మాని యాతో బాధపడుతున్నదని గేలిచేసేదానివి. అందుకే నీకు చెప్పలేదు. నీ స్నేహం నవల్సు సినిమాలు మించి వెళ్ళలేదు. ఏనాడూ దాని సమస్యల జోలికి నువ్వు వెళ్ళలేదు. అందుకే సుశీల నీకు చెప్పలేదు."

"నా సంగతి వదిలెయ్. అది చేసింది తప్పా కాదా?"

"ఎంతమాత్రం తప్పుకాదు. పెళ్ళి చెయ్య లేని వెధవని యెవరు కనమన్నారు? హత్యలు చేసేవాళ్ళకి యింకొకళ్ళకీ ఉరిశిక్ష వేస్తారు. కానీ అసలు ఉరిశిక్ష వెయ్యాల్సింది ఇలాంటి వెధవలకి. పెళ్ళాం పిల్లల్ని పోషించే శక్తిలేక పోయినా పెళ్ళికి తయారయే స్కౌండ్రల్స్‌కి ఉరిశిక్ష వెయ్యాలి. అదిగూడా నాలుగు వీధుల మధ్య శోభనంలా పబ్లిక్‌గా జరగాలి."

"జయా! నువ్వు రానురాను ఎక్స్‌ట్రీమిస్టు అయిపోతున్నావ్."

"తప్పు నాది కాదేమో! నా పరిస్థితుల్లో ఉంటే నువ్వు యింకా దారుణంగా తయారవు తావ్."

"ఇప్పుడు నీకేం తక్కువ?"

"చెప్పేదా?" జయ తమాషాగా నవ్వింది. జయ అలాంటి నవ్వు నవ్వుతుందని నాకు ఇంతవరకూ తెలీదు.

"చెప్తే యేం చేస్తావ్? వెధవ సానుభూతి చూపిస్తావ్ అంతేనా?"

"జయా...."

"సారీ సీతా!" అని జయ ఆగింది. "నీకు చాలా రోజుల క్రితం ఒక సంగతి చెప్పా. గుర్తుందనుకొంటా."

"ఉద్యోగమేగదా? చూద్దాంలే."

"ప్రస్తుతం నాకు వున్న సమస్య అదొక్కటే. అది నీకు తెలుసు."

"ఓస్! ఇంతేనా? అయితే నేను వస్తా" సీత మంచంమీద నుంచి లేచింది.

"సీతా, నీకు ఏం కాలక్షేపం దొరక్కపోతే మా యింటికి వస్తూ వుండు. నాకు మాత్రం పోచుకోలు కబుర్లు చెప్పుకోడంతప్ప వేరే పని ఏం వుంది?"

సీత నవ్వేసి వెళ్ళిపోయింది. ఆ అమ్మాయి నిజంగా చవట. లేకపోతే జయ ఎంత దెబ్బ కొట్టిందో అర్థం చేసుకొని వుండేది.

క క క

రాత్రి ఎనిమిది దాటింది. జయ యింకా యింటికి రాలేదు. మధ్యాహ్నం ఎప్పుడో యింటికి వెళ్ళిన జయ యింకా ఎందుకురాలేదో జానకికి అర్థం గావడం లేదు.

"అసలు ఎక్కడికి వెళ్లిందో చెప్పిందా?"

"అడిగితే కస్సుమని మీద పడ్తుంటే

నేనేం చెయ్యనండి. దాంతో మాట్లా నికే భయం వేస్తున్నాది. నిజానికి అది ంట్లో అందరికన్నా నెమ్మదస్తురాలు. అదే లా అయిపోతున్నాదంటే నాకేం పాలు పడం లేదు." జానకి లోపల ఎంతో బాధ తూ అంది.

ఆకాశంలో చుక్కలు కళ్ళలోకి వె తురు బాణాల్లా గుచ్చుకుంటున్నాయి. ఈ నక ల్ని జీవితంలో ఇంతవరకు హాయిగా ఆన ంగా చూసి ఎరగను. ఇంతలో లోపల్నుంచి రాజా ఇందిర కొట్టుకోవడం వినబడింది. రూ తారస్థాయిలో పోట్లాడుకొంటున్నారు. నకి లోపలికి వెళ్ళి సర్దడానికి చేసిన ప్నం విఫలం అవడంతో నేను ఇద్దర్నీ చా. అయిష్టంగా యిద్దరూ దగ్గరికి వచ్చారు.

రాజా ఇందిరకన్నా ఏడ్నర్థం పెద్ద డు. కానీ మహా గడుగ్గాయి. మాటకి ందు జవాబు చెప్పెయ్యడం ఈమధ్యనే నేర్చు ం టున్నాడు. ఆ వ్యాధిని ఈ దశలోనే అ ట్టా లని నా ఆశ. కానీ దారి దొరకడం దు. వీళ్ళందరిమీద నేను నా అధికారం ఎ డ పోగొట్టుకుంటున్నానో అర్థం కావడం లే.

"నా ఫ్రెండ్ దగ్గర తెచ్చుకున్న పు కం యిమ్మంటుంది. నా పుస్తకం నా య ం. అంతేగానీ డిమాండ్ చేస్తుందేమిటి?"

"డిమాండ్ చెయ్యడం అంటే ఏమిట్ ?"

"దబాయించడం" యివన్నీ వీడు స్కూల్లో నేర్చుకుంటున్న కొత్తపదాలు. అర్థం పోతున్నాది.

"కాదు నాన్నా. సాయింత్రం న చి యిస్తాను రమ్మంటాడు. తీరా వెళ్తే యివ్వ తనే బోడిపుస్తకం తెచ్చుకొన్నానని కొట్టేస్తున్నాడు" ఇందిర సమాధానం చెప్పి

"దానికి యిస్తానని యివ్వకపోవ ం ఏమిట్రా?"

"నా యిష్టం....నా పుస్తకం."

"నోర్ముయ్! ముందు దానికి ఇయ్."

"నా ఫ్రెండు దగ్గర తెచ్చుకున్నదా మీరు దానికి యిమ్మంటారేమిటి? మీరు తె దానికి ఇయ్యండి. అంతేగానీ...." ఆ మ పూర్తి కాకుండానే వీపు మీద నాలుగు దెబ్బ పడ్డాయి.

అరగంట తర్వాత సద్దు మణిగింది.

పది గంటలకి నేను అన్నానికి కూర్చుం వుండగా బయట రిక్షా ఆగిన శబ్దం బడింది. రెండు నిమిషాల తర్వాత జ లోపలికి వచ్చింది. మా యిద్దరి ప్రశ్నార్థక చూపుల్నీ దాటుకుంటూ వెళ్ళిపోయింది.

"ఏం జయా యింత సేపు ఏం చేస్తున్నావ్

"అది తెలీకనే నాన్నా ఇంత ప్ర పడటం."

జానకికి కోపం వచ్చి "ఏమిటే ఆ మాటలు? అవతల అడుగుతున్న మనిషి వెధవలా కనబడుతున్నారా?" అంది. జయకి వయసు వచ్చేసింది. తనంత అయిపోయింది. కాబట్టి జానకి ఏం చెయ్యలేకపోయిందిగానీ లేకపోతే ఏం చేసి వుండేదో!

ఎందుకంటే మా ఇంట్లో ఏనాడూ వూహించి ఎరగని వాతావరణం యిప్పుడిప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాది!

"పొట్ట తిప్పల కోసం పడే బాధలు చూడటానికే మీకు అంత బాధగా వుంటే పడేవాళ్ళకి యింకెలా వుంటాయ్?"

"అంత బాధ నీకేం వచ్చింది?"

"బాధ నీకు కాదమ్మా, నాకు!" చాలా వెటకారంగా జయ అంది. జయలో నేను ఊహించలేని ఎక్స్‌ప్రెషన్స్ కనిపిస్తున్నాయి. నాకు ఏవి నచ్చవో అవన్నీ నా కూతురులో కనిపిస్తున్నాయి.

క్రమంగా తల్లీ కూతుళ్ళమధ్య మాటా మాట పెరిగింది. "రాముకి యిక్కడ వుంటే బతకలేనని తెలిసే వెళ్లిపోయాడు. వాడికి ఉన్న హక్కు నాకు ఎందుకు లేదు?" జయ ఆ ప్రశ్న వాస్తవానికి తల్లిని అడగలేదు. నన్నే అడగడం.

"వాడు మగాడు. ఎక్కడికన్నా వెళ్లి బతుకుతాడు. నువ్వూ వాడూ సమమా?"

"సమానం అనడం లేదు. నేనూ మనిషినే అంటున్నా."

"ఇప్పుడు నీకు ఏం తక్కువ అయిందో?"

"లోపల లంగా లేదు. బాడీలేదు. ఇంకా చాలా లేవు. అన్నీ చెప్పనా? ఇవేవీ లేకుండా ఎంత కాలంగా ఇంట్లో తిరుగుతున్నానో నీకు తెలుసు. వయసులో వున్న ఆడపిల్లలకి కావల్సిన కనీస అవసరాలు ఏమిటో నీకు తెలుసు. అయినా నన్నే అడుగుతావ్. ఎందుకని? తల్లివిగదా? కన్నందుకు మీకు ఆ అధికారం వుంది. మీ కడుపున పుట్టినందుకు మాకు ఏం లేకపోయినా మీకు చాలా అధికారాలు వున్నాయి."

* * *

రాత్రి రెండు దాటింది. నిద్ర పట్టడంలేదు. లేచి చొక్కా వేసుకుని రోడ్డు మీదకి బయలుదేరా. నిశ్శబ్దంగా వున్న వాతావరణంలో జయ ప్రశ్నలు మారు మోగుతున్నట్లు వినిపిస్తున్నాయి.

ఇంజనీరింగ్ ఆఫీసులో రాముం నానాకష్టపడి ఉద్యోగం సంపాదించుకుంటే దాన్ని కొనడానికి వెయ్యి రూపాయలు కావల్సి వచ్చింది. తన ప్రయత్నాలు అన్నీ వృథా అయాక కళ్ళనీళ్ళలో నా దగ్గరికి వచ్చి దేహీ అనీ అడిగితే వాడికి ఆ డబ్బు ఇయ్యలేకపోయా. చివరికి విసిగి వాడు ఇంట్లోంచి వెళ్ళిపోయాడు. ఈ కులాలు, సంప్రదాయాలు అబద్ధమని జానకిని పెళ్ళాడా. దెబ్బతిన్నా. నేను పెళ్ళాడే రోజుల్లో 'ఇంక పాతికేళ్ళ తర్వాత దేశం మారదా? అప్పటికి యీ మూఢత్వం వుంటుందా?' అనుకొని మోసపోయాను.

మనిషికి నిజాయితీ వూపిరి అనుకుని నీతిగా సంపాదిస్తేనే నిలుస్తుందని నమ్మి చివరికి గోచిపాతతో మిగిలా.

రత్నాలు అని ఏ పిల్లల్ని చూసి గర్వపడ్డానో వాళ్ళే ఈరోజు నామీద ధ్వజం ఎత్తుతున్నారు. ప్రశ్నిస్తున్నారు. సమాధానం కోసం గద్దిస్తున్నారు. రేపు రాముం ఎక్కడయినా డాఫర్ అయితే లేదా స్మగ్లర్ అయితే ఆ పాపం ఎవరిది?

ఈ జయ ఒక రోజు ఎవరితో అయినా లేచిపోతే అందుకు కారణం ఎవరు? ఇంతవరకు నా ఇంట్లో నన్నెదిరించి ఎరగరు. అదేమని అడగడం నేను ఎరగను. తిండి పెట్టినా పెట్టకపోయినా ఏనాడూ జానకి నోరెత్తి అడగలేదు. ఇది కావాలి అనే మాట ఆ నోట వినలేదు. కానీ నన్ను చీల్చుకుని పుట్టిన నా పిల్లలకి అంత సంయమనం సహనం ఎలా వుంటాయి? ఎందుకు వుండాలి?

వాళ్ళు రేపు యింకాస్త ఎదురు తిరిగి "మమ్మల్ని కులంలేని వాళ్లుగా పుట్టించేహక్కు నీకు ఏమిటి? ఇప్పుడు మా జీవితాలు ఏం కావాలి?" అని సూటిగా ఇంకొక్క ప్రశ్న అడిగితే నేనేం చెయ్యడం? నేను వురివేసుకుని చావాలి. కానీ అది వాళ్ళ సమస్యలకి పరిష్కారం కాదు. మరి ఇప్పుడు ఏం చెయ్యడం? కులాలు మతాలు ధన భేద వ్యత్యాసాలు పోవాలి అని ఎటు చూసినా నినాదాలే. పూర్వకాలంలో నినాదాలు లేవు. ఎక్కడో చెదురు మదురు ఆచరణే కనబడేది. ఇప్పుడు ఆ ఆచరణ శూన్యం అయింది. అందుకే నినాదాలు ఉధృతమయ్యాయి. ఆర్థిక అవినీతిని కూకటి వేళ్ళతో నరికెయ్యడంపోయి కమీషన్ల ఫార్స్ పెరిగింది. ఈ వేదిక మీద కులనిర్మూలన గురించి మాట్లాడి మరో వేదిక మీదికి ఎక్కి నాయకులు కులసంఘాల ప్రారంభోత్సవం చేసేస్తున్నారు.

ఏ నాయకుడూ తన కులం అతిక్రమించి సంబంధాలు చెయ్యడు. ఏ ఆర్థిక అవినీతిపరుడ్నీ ప్రభుత్వం నిర్ద్వంద్వంగా శిక్షించదు. అందుకే దేశంలో అవినీతికి రాజభయం సంఘభయం లేకుండా పోయింది. ఈ స్థితిలో నాలాంటి సగటు మనిషి పాటించే దేనికీ రక్షణ లేకుండా పోతున్నాది.

నా కొడుక్కి ఎంత తెలివి తేటలు ష ఉద్యోగం దొరకదు. ఎందుకంటే ౦ షెడ్యూల్ కులంవాడు కాదు. పోనీ డబ్బు వాడి కొడుకయినా కాదు. అసలు వాడి క ఏమిటో? జయకి అందం వుంది. చక్క చదివింది. కానీ దాన్ని బి. ఏ. పూర్తి చే చేందుకు నాకు గతి లేదు. దానికి పెళ్ళి అ ఎందుకని? దానికి ఏం లేదు?—

ఉద్యోగం అంతకన్నా దొరకదు. ఎ కంటే వ్యక్తిగత జీవితంలో ఖచ్చిత కొన్ని విలువల్ని పాటిస్తుంది. అధికార వున్నవాడూ ఆఫీసరూ టేబులు కింద కాళ్ళ కాలు ముట్టుకుంటే లాగి చెంపలు వాయిస్తు

పది రూపాయల పిలువ చెయ్యని ఓ వె పాతికేళ్ళనాడు ఐడియాలజీలు వశినక సమాజంలో మాత్రం కాకరకాయలూ ఏవో పుస్తకాలు చదివి ఎవరివో ఇన్ యన్స్‌లూ పడి వేసెక్కి ఒకామెని పెళ్ళా ప్రతిఫలం ఏమిటి? ఆడదాన్ని ఆడదాన్ని చూడాలి. ఆటో యంత్రం కాదు. ఆ పురుషుడితో సమానంగా గౌరవించాలి ఆ కొని అలాగే చూసి వుండవచ్చు. ఆమె ఆ చనల్ని జీవితాన్ని కుళ్ళు గుడ్డల పెట్టెలా మూల పడేసి మూత వేసి వుంచకపోవచ

అయినంతలో ఎవరికి లెక్క? ఇన్ని కోట్ల జీవుల్లో ఒక్క జానకిని చేపట్టి ఆమెని వ్యక్తిగా సజీవ మూర్తిగా నీతో అన్నిటా సమానంగా భావించినంతలో దేశానికి ఒరిగిం దేమిటి? నీకు పిల్లలకి ఈనాడు అందలం ఇప్పించాల్సిన బాధ్యత దానికి ఏమిటి? ఏమయ్యా చలం! ఎక్కడున్నావు శ్రీశ్రీ? ఇదుగో గురజాడా విన్నావా మీ ఆదర్శాలకి మీ రాతలకి నేను చెల్లిస్తున్న శుల్కం?—

నా జీవితం అయిపో వచ్చింది. కాని ఆరంభం కావల్సిన ఈ చిరుజీవితాల సమస్యలకి నా పరిష్కారం ఏమిటి? నా ఆదరణ నా సంయమనం నా విశ్వాసాలు నన్ను మోసం చెయ్యచ్చు. కానీ అది నా దాకా మాత్రమే పరిమితం అవాలి. నాకు జరిగిన అన్యాయం క్షయల్లా కుష్ఠులా నా పిల్లలకి అంటగూడదు. అంటనివ్వను. ఈ సంఘం ఏదో చేస్తుంది. ఈ దేశం ఇంకా ఎప్పటికో అభ్యుదయపథంలో నడుస్తుంది. మనుషుల ఆలోచనల్లో నాగరికతవస్తుంది. సంస్కారం పుష్పిస్తుంది. ఈ కుళ్ళిన మెదళ్ళకి పట్టిన చీడ రాలిపోతుంది-ఇవన్నీ నా అబద్ధపు స్వప్నాలు. నా విరిగిన స్వప్నాలు. నా మానసిక పసిదనాలు. నా అపరిపక్వతని స్వచ్ఛంగా చూపే అద్దాలు....

నా జీవితంలో నేనెరగని ఆరు నెలలు గడిచిపోయాయి. రామం హైదరాబాదు వచ్చేశాడు. రోజుకి ఆరువేల రూపాయలు అమ్మకం జరిగే వైన్‌షాపు నడుపుతున్నాడు!

శారద జూనియర్ కాలేజీలో చేరింది. రాజా, ఇందిర రిక్షాలో స్కూలుకు వెళ్ళి వస్తున్నారు. జయ హాబీగా టూరిజం ఆఫీస్‌లో పని చేస్తున్నాది. ఇల్లు మాత్రం మార్చలేదు. కానీ యింట్లో చాలా మార్పులు జరిగాయి. యింటి ముందు గోడ పోర్టికో వచ్చాయి. మేం వుంటున్న రెండు గదులూ ఆరోగ్యంగా పెరుగుతున్న పిల్లల్లా కళ కళలాడుతున్నాయి. డాబామీద రెండు గదులు వేయించా.

నగరంలో పోష్ హోటల్‌లో పావలా షేర్ దొరికింది. ఇరన్ కోటా దొరికింది. పాతికవేల రూపాయల ఇనుము కొని స్టాక్ చేశా. నెల రోజుల్లో దానిమీద యాభై వేలు లాభం వచ్చింది. డబ్బు పిల్లల్ని పెడుతుందా అంటారు. పొరపాటు. డబ్బు గుడ్లు పెడుతుంది. వస్తువులు సరుకులు పిల్లల్ని పెడతాయి.

మోహన్‌రావుకి ఇచ్చిన ఆరు గదులన్నీ తీసేసుకొంటే ఇల్లు కాస్త విశాలంగా అవుతుందని జానకి గొడవ చేస్తున్నాది. పిల్లల సంగతి ఇంక చెప్పక్కరలేదు. కానీ నాకు ఇష్టంలేదు. అందుకే ఏం మాట్లాడలేదు.


*With Diwali Greetings from:*

# RAJA RAMANIAH & CO.


8, KONDI CHETTY STREET

**MADRAS-600 001**

Phones: Office: 24051 to 24057

Telex: MS 630 RRCO Res.: 440274 & 443138 Telegram: "KRUPA"

## దీపావళి స్పెషల్ ట్యూబ్ లైట్




ఇంతలో ఒకరోజు మోహనరావు ర వచ్చాడు.

"నువ్వింత మోసం చేస్తావనుకోలే సుబ్బారావ్!" రావడంలోనే ఫోర్స్ చూపి వచ్చాడు.

నాలో ఈమధ్య హుందాతనం పెరిగిం నా దగ్గర పెరిగిన డబ్బు నామీద నా మనస మీద కొత్త నేస్త్రీ పొర కప్పింది. నన ఎవర్నూ ఏం చెయ్యలేరనే అహం పెంచింది

"నీమీద నలభై ఏళ్ళుగా నేను పెంచుకు నమ్మకంతో ఇంత ద్రోహం చేస్తావను లేదు."

"నీకు ద్రోహం చెయ్యడానికి చా తాహతు కావాలి" అడ్డం తిరిగి మాట్లాడటం సుఖం,లాభం అనుభవంలో తెలుసుకుంటున్నా అందుకే ఆ మాట అన్నా.

"నువ్వు నీ కుటుంబం వస్తువులతో చ రని నీ పాడుబడ్డ కొంపని గోడౌన్‌గా తీ కున్నా."

"అవును. ఏడాదికి నువ్విచ్చిన వెయ రూపాయలతో మేమంతా ఆకలి చావు చా కుండా బతికాం."

"సుబ్బారావ్!"

"ఏం అనవసరంగా మాట్లాడుతున్నానా?"

"ఆ సంగతి వేరే చెప్పాలా? నీ యిల్లు స్వంత యిల్లు అనుకొని అంతా నీమీద వ చెప్పా. అందుకు తగిన గుణపాఠం చెప్పా ఈ వ్యవహారం ఇంతటితో అయిపోతుంద కోకు. ఐదొందల బస్తాల చక్కెర పది టన్ను ఇనుము ఇంకా మంచిగంధం చెక్క మాయం అయాయి. నీకు తెలుసనుకుంటా

"ఇప్పుడేగా చెప్తున్నది. నిజమా?"

"నీ చమత్కారం కట్టిపెట్టి మర్యాదగా వాటన్నింటికి డబ్బు కట్టు. లేదంటే నేనెవర్నో తెలుసుగా? ఇదంతా నీ వ్యవహారం అ తెలీక అనవసరంగా ఆ మేనేజర్‌గార్ని పో సులకి చప్పచెప్పి కుళ్ళబొడిపించేశా. తర్వా నిజం తెలిసింది."

"ఏమిటా నిజం?"

"ఏఏ రోజున ఇక్కడ్నించి ఏవేవి త లించావ్? వాటిని ఎవరికి అమ్మావు? ఏ రేటు అమ్మావు? అన్నీ సాక్ష్యాలతో సహా వున్నాయి."

"అప్పుడింక భయం ఏమిటి? కేసు పెట్ట లేకపోయావా?"

"అదేం పెద్ద లెక్కలో విషయం కాదు. కానీ పిల్లలు గలవాడివి. ఈ వయసులో అన్యాయమయిపోవడం భరించలేక ఆగాను."

"నా జీవితంలో ఇంతవరకు న్యాయమేగదా జరిగింది, మీలాంటి స్నేహితులు అభిమాను సాయంతో. ఇంక అన్యాయం జరిగినా ఫర్వా లేదు. యూ కేన్ గో ఎ హెడ్. ఇలా నీ గోడౌన్‌లో దొంగతనం జరిగిందనీ కాదు కాదు కొంతకాలంగా నీకు తెలీకుండా జరిగిపోతున్న దనీ అది నేనే చేశానని ఋజువులు వున్నాయ సాక్ష్యంతోసహా కంప్లయింటు ఇయ్య సరేనా?"

మోహన్‌రావు మొహం అంతా వుబ్బింది. మెడకింద నరాల్లోంచి సెగలు వస్తున్నాయి. మనిషి నిలువెల్లా రుద్రమూర్తిలా వున్నాడు. అతని లోలోపల అణువణువునా కోటి విలయ తాండవాలు జరిగిపోతూన్నాయి. బట్ ఐ యాం ఎంజాయింగ్ ఇట్. ఐ వాంట్ టు ఎంజాయ్. ఇలాంటి అనుభవం అపూర్వమయింది. దీన్ని వదులుకోగూడదు. నాలో ఎవరో రాక్షసుడు ప్రవేశించి ఆనందంతో చిందులేస్తోన్నాడు. నాలో నాకు తెలీని నేనుని అనుభవిస్తున్నా.

"నీ ఇంట్లో ఈ గోడౌన్ లైసెన్స్ లేకుండా ఉంచాననేగదా నీ ధీమా?" తన అసలు బలి హీనత బయటపెట్టుకున్నాడు. ఇంక ఇప్పుడు కాళ్ళబేరమే గతి.

ఆ సంగతి నాకు తెలుసు. 'నిజానికి నీకు ఎంతో సాయం చెయ్యాలనుకున్నాను. నీ కూతురు జయకి పెళ్ళి చెయ్యాలనుకున్నా. రామానికి వుద్యోగం ఇప్పించాలనుకున్నా. కానీ నీకు జైలులో చిప్పకూడు రాసిపెట్టి వుంటే అవన్నీ ఎలా జరుగుతాయి? కులం లేనివాడివి. నీలో సుగుణాలు వున్నాయని అనుకోడం నా పొరపాటు."

"మోహన్‌రావ్:" నా కేకకి హాలు దద్దరిల్లి ఆ శబ్దం రోడ్డుమీద అడ్డంగా పడ్డట్లుంది. దారిన వెళ్తున్న రెండు రిక్షాలు ఆగిపోయాయి.

"మర్యాదగా బయటకి నడువ్! లేదంటే నడిచి వెళ్ళడానికి కాళ్లు గూడా మిగలకుండా పోతాయ్."

"నా కాళ్ళు విరగ్గొట్టేంత పెద్దవాడివి అయావ్. ఔనులే ఇప్పుడు లంజల హోటల్లో షేర్ తీసుకున్నావుగదా?"

"మనిషి బతకడమంటే లంజరికం అని అనుభవంలో నేర్చుకుని పాతిక్కేళ్ళుగా సుఖ పడుతున్న అదృష్టవంతుడివి. ఈ లోకం మీద మీరు అన్నిటికీ సోల్ డిస్ట్రిబ్యూటర్లు. నాబోటిగాళ్ళు మీ దగ్గర కొత్త సబ్ డీలర్స్."

మోహన్‌రావు చెయ్యి విసురుగా గాలిలో లేచింది. అంతకంటే విసురుగా వెనకనుంచి మరో చెయ్యి రావడం అతన్ని దూరంగా తోసెయ్యడం జరిగాయి.

ఎదురుగా రామం వున్నాడు! నా కొడుకు రామం!! ఏ రామం ఒకరోజు నా అసమర్థతని వేలెత్తి చూపి వెక్కిరించి వెళ్ళిపోయాడో ఆ రామమే ఇవాళ నా పక్కన సింహంలా నిలబడి వున్నాడు. రామం ఫోర్స్‌చూసి మోహన్‌రావు అతని మనుషులూ తగ్గారు.

"నన్ను కొట్టిస్తావు కదూ సుబ్బారావ్?" మోహన్ ఎగ రొప్పుతున్నాడు.

రామం మోహన్‌రావుని కాలరు పట్టుకొని లేపాడు, "మా యింటికి వచ్చి మా నాన్నమీద చేయి వెయ్యడానికి నీ కెన్ని గుండెలు? ఇంకా మాట్లాడావంటే యిక్కడే నిన్ను రెండు ముక్కలుగా నరికి అవతల పారేస్తా. నిన్నెవడు రక్షిస్తాడో చూస్తా. ఏ డబ్బు నిన్ను రక్షిస్తున్నదో అది మాకు వుంది" రామాన్ని గర్వంగా చూస్తున్నా. తండ్రిమీద కొడుక్కి ఇంత ప్రేమా? ఈ ప్రేమ అనుభవం ఇంతవరకూ

యెరగను.

కాలం బరువెక్కింది. అంతా నిశ్శబ్దం. క్షణంసేపు అయాక మోహ దగ్గర పనిచేసే మేనేజరు రామానుజం చేతులూ జోడించి నన్ను వుద్దేశించి అన్నాడు. "బాబూ! మీరూ....మీరూ వాళ్ళు. మధ్యలో యే పాపం చెయ్యని అన్యాయం చెయ్యకండి."

"ఒక్కొక్కసారి మనకి యేం చెం వాళ్ళకి చెయ్యగలిగేది అన్యాయమే. తీరే అంత రామానుజం. నీకు ఒక్క అన్నం పెట్టకపోయినా, నీకు తిన తిండి నలుగురికీ చెప్పి ఆనందిస్తాం. నీ కూ పెళ్ళి చెయ్యడానికి నేనేం సాయం చే పోగా అవసరం అయితే నా ఆనందం క అహంకోసం దాన్ని చెడగొట్టగలను. ఈ దే గొప్ప కులాలకి, సంపదకీ మేం వారస మేం యేం చేసినా చచ్చి వుండటం చావడం మీ ఖర్మ. తప్పదు."

"బాబూ!" అంటూ రామానుజం భోరు నా కాళ్ళమీద పడ్డాడు. నేను లేవదీశా.

"ఇందులో మీకు యే అన్యాయం జర జరగనివ్వను. నేను హామీ ఇస్తున్నా. మిమ్మల్ని ఏ పోలీసులు పిలిచినా నేను చ కొంటా. ఇంక మీరు వెళ్ళండి. మీకు మీ పిల్లలకుగానే యే సాయం కావల్సినా గండి" అన్నాను.

మోహన్‌రావు మొహం మాడిపోయి బయటకి వెళ్ళిపోయాడు. అతని వెంట వ బలగం కూడా అనుసరించింది.

ఆ తెల్లారి నా ఇంట్లో మోహన్ గొడౌను ఖాళీ అయింది. ఆ గదులకి రం వేయించి పారిస్ నుంచి స్పెషల్‌గా తెప్పిం సెంట్ నాలుగురోజులపాటు స్ప్రే చేయిం ఋతు స్నానం చేసిన స్త్రీలా కొత్త అ లతో ఆ భాగం మెరిసిపోయింది.

మొత్తంమీద ఇంట్లో ఇరుకు సమ పరిష్కారం అయిపోయింది. ఇంట్లో ఇ మనుషుల్లో విశాలత్వం పెరిగింది.

* * *

జానకి కాఫీ ఇస్తూ "జయ అలా ఉంటే టండీ?" అంది దీర్ఘం తీస్తూ.


"ఎలా ఉందేమిటి?" అన్నా చాలా లాపంగా.

"ఎలా యేమిటి? చూస్తూనే నన్నాడ తారేం?"

"నువ్వు నన్ను అడగ్గా లేనిది, నేను ని అడిగితే తప్పు వచ్చిందా?" అన్నా నవ్వి.

జానకి నన్ను సీరియస్‌గా చూసింది. జా

## దీపావళి స్పెషల్ ట్యూబ్‌లైట్



నిజంగా అమాయకురాలు. తన ప్రశ్నలు అనుమానాలు ఆశ్చర్యార్థకాలు ఇలా ఏవి ఉన్నా వాటిని సాల్వ్ చేసుకోడానికి నే నొక సాధనం. ఆమె నిజంగా నా ఉత్తమ స్నేహితురాలు. భార్యాభర్తలు స్నేహితులులా సమానంగా గౌరవించుకొంటూ బతకవచ్చునని చెప్పడానికి మా పాతికేళ్ళ దాంపత్యం ఉదాహరణ.

కృష్ణశాస్త్రి ఊర్వశి, శ్రీశ్రీ మరో ప్రపంచం చలం అమీనా వీళ్ళంతా ఆమెకి కొద్దిగా పరిచయం. అదీ నా వలన. కానీ నాకు వీళ్ళందర్నీ ఆమెలో చూసే అదృష్టం కలిగింది. ఆ సంగతి ఆమెకి తెలీదు. ఎప్పుడూ చెప్పలేదు. అదొక్కటే నేను ఆమె నుంచి దాచిన రహస్యం.

"అది కాదండీ నాకేదో భయంగా ఉంది. అది ఆఫీసుకి వెళ్ళడంలేదు. ఇంట్లో తిరగడం లేదు. ఎక్కడికి వెళ్ళదు. ఎవర్తో మాట్లాడదు. ఏం జరిగిందో చెప్పదు. మళ్ళీ మళ్ళీ అడిగితే విసుక్కుంటుంది. నోటికి ఆవేశంలో యెంత మాట వస్తే అంతమాట అనేస్తుంది."

"అయితే యేం చేద్దాం చెప్పు" టైం అయిపోయిన హడావిడిలో జానకిమీద శ్రద్ధ చూపకుండా నా పనిలో పడ్డా.

"నేను మిమ్మల్ని అడుగుతుంటే మీరు నన్నడుగుతారా?"

"చూడ జానకీ! ఇలాంటి సందర్భాల్లో మనం యేం చెయ్యలేం. వయస్సులో ఉన్న ఈ కాలంవాళ్ళకి అది ఒక స్థితి. అందుకని దాన్ని డిస్టర్బ్ చేయకు."

"నా మాట వినండి. అది యే వెధవ పని అయినా చేసిందేమో నని నా అనుమానం" జానకి యెలాగో తన అనుమానం బయట పెట్టింది.

"అదొక్కటే నీ దృష్టిలో వెధవ పనన్న మాట. అది తప్పు యింకేది అయినా ఫర్వా లేదు. నీ ఆడబుద్ధి పోనిచ్చుకొన్నావ్ కాదు" జానకి నన్ను సీరియస్‌గా చూసి అక్కడ్నించి వెళ్ళిపోయింది.

బెంగుళూరు వెళ్ళే హడావిడిలో జానకితో అంతకన్నా మాట్లాడలేకపోయా. కారెక్కి ఊరికి బయలుదేరా.

తిరిగివచ్చేసరికి పదిరోజులు అయింది. ఇంటి వాతావరణంలో మనుషుల్లో ఆ గాలిలో యేదో మార్పు వాసన వేస్తున్నది. రామం నన్ను చూస్తూనే స్టన్ అయిపోయి ఏదో తప్పు చేసినవాడిలా తల దించుకొన్నాడు. తిన్నగా బెడ్‌రూంలోకి వెళ్ళా.

జానకి ముఖంలో జీవంలేదు. ఎన్నో సంవత్సరాల క్రితం అన్నంతిన్న దానిలా వుంది. లాలనగా ఆమె తల నా ఒడిలో పెట్టుకొని యేమిటని అడిగా. చాలాసేపు ఏడుపు తప్ప సమాధానంలేదు.

రామం మెల్లిగా గదిలోకి వచ్చాడు. జానకి సర్దుకొని కూర్చుంది.

"వారంరోజుల క్రితం మీ కూతురు యెవరితోనో లేచిపోయింది. నిన్ననే అది మీ పేర ఎక్కడ్నించో ఉత్తరం రాసింది."

రామం ఉత్తరం అందించాడు....

"డియర్ డాడీ!

రెండురోజులకి ఒకసారి పిడికెడు అన్నం దొరకని మనం ఈమధ్య అకస్మాత్‌గా సిరిసంపదల్లోకి వెళ్ళిపోయాం. మనం యింత ధనవంతులం యెలా అయ్యాము? అని నాకు పెద్ద మిస్టరీగా

ఉండేది. ఆఖరికి ఆ మధ్య ఒకరోజున మోహనరావు మామయ్య మన ఇంటికి రావడంతో అసలు విషయం తేలిపోయింది. మేం ఎన్ని బాధలు పడుతున్నా మా నాన్న గొప్ప నిజాయితీపరుడు అనే సంతృప్తి గర్వం కలిగించేది. కాని ఇప్పుడు మా నాన్న ఒక పెద్ద దొంగ చీట్ శ్రీ 420 అని తెలిసి బాధపడ్తున్నా. ఈ సిరిసంపదలు నన్ను ఆ నిజం ద్వారా పొడిచేస్తున్నాయి. దరిద్రంకన్నా అక్రమధనం అనుభవించడం దుర్భరం. అక్రమ సంబంధంకన్నా ఇది నీచం అయింది. మా సుఖంకోసం ఈ వయస్సులో నువ్వింతగా నైతికపతనం అవనక్కర్లేదు. అందుకే యీ జీవితం నుంచి బయటపడటంకోసం నాకు నచ్చిన వ్యక్తితో బతకడం కోసం వెళ్ళిపోతున్నా. ఎంతటి దరిద్రంలో గూడా నా భర్తని నీలాగ బ్రతికే స్థితికి రానివ్వను. ఏం అయినా నేను చెడిపోను. అది రుజువు చెయ్యడంకోసం నాకు నేనుగా యీ అవకాశం తీసుకొంటున్నా. అందుకు మన్నించండి.

మీ
జయ."

నేను డ్రస్ మార్చుకొని స్నానంచేసి కాఫీ తాగుతున్నాను. పోస్టులో రాంమోహన్ నుంచి ఉత్తరం వచ్చింది. దానికోసమే ఎదురుచూస్తున్నాను. అతను క్లుప్తంగా రెండే మాటలు రాశాడు.

గౌరవనీయులైన సుబ్బారావుగారికి,

నమస్సులు. మీరు చెప్పిన ప్రకారం హోటల్‌లో డబ్బులు తీసుకొన్నా.జయ చాలా ఆవేశంగా ఉంది. ఎమోషన్స్ మధ్య రీజనింగ్ కనబడటం లేదు. అందుకే యేం మాట్లాడటంలేదు.నిన్ననే మీరు ఇచ్చిన ఎడ్రస్‌కి వెళ్ళా. నాలుగు రోజుల్లో ఉద్యోగంలో చేర్తున్నా. చేరగానే రాస్తాను. మీరు అప్పుడే జయకి ఉత్తరాలు రాయవద్దు. శలవు.

రాంమోహన్."

ఉత్తరం చూశాక జానకి ఫేస్‌లో జీవం ఉంది. "అయితే అంతా ప్రీప్లానా?" అంది ఆశ్చర్యంగా.

"ఎవరికీ తెలీకుండా ఎంత నాటకం ఆడ్తారండీ?" అంది విడ్డూరంగా.

జయ ఇంకో నెలకో ఆరు నెలలకో మళ్ళీ నాకు రాస్తుంది. తనే భర్తతో ఇక్కడికి వచ్చేస్తుంది.ఆమెకి ఇప్పుడు వాటిల్లబోయే ప్రమాదం యేం లేదు. నాకు ఆ సంగతి బాగా తెలుసు.

అయితే జయని నేను ఒక మాట అడగాలి. లైఫ్‌లో తన మూల విశ్వాసాలు యేమిటి? అసలు ఈ తరం వెన్నెముక షేప్ ఏమిటి? నిన్నటి రోజున అసమర్థుడుగా నన్ను జయ వేలెత్తి చూపింది. పెళ్ళాం పిల్లల్ని పోషించలేని నాలాంటి వెధవని షూట్‌చేసి పారెయ్యాలని అంది. ఇవాళ నేను వాళ్ళకి కావల్సినవి ఇవ్వబోతే నన్నొక శ్రీ 420 అంది. అటు దరిద్రం భరించలేక ఇటు సిరిసంపదలు భరించలేక జయ అల్లాడుతున్నది.

ఇంతకీ జయకి ఏం కావాలి? ఆమె దృష్టిలో జీవిత విలువలు యేమిటి? కనీసం నిన్నటి తరం జానకిలో కొన్ని నిర్ధారణ అయిన విలువలు ఉన్నాయి. మరి జయలో యెందుకు కనబడదు. ఆమె కడుపున పుట్టిన జయలో తల్లి లక్షణాలు యేం లేవు. ఎందుకని? అసలు ఈ తరం అర్థం కాదు. ఎందుకని? □


అన్నిరకముల బ్లాకులకు



శ్రీ లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్

: బ్యాజియం రోడ్డు, గవర్నరుపేట,
విజయవాడ - 2.

ఫోన్ : 77869